# ఇండియన్ ఎకానమీ

## బీమా రంగం

✪ బీమా అనేది ఏ రకమైన ఒప్పందం?

జ: ఆర్థిక ఒప్పందం

✪ బీమా అంటే ఏమిటి?

జ: నష్ట భయానికి ఇచ్చే హామీ

✪ బీమా చేసిన వ్యక్తి వాయిదాలో చెల్లించే మొత్తాన్ని ఏమంటారు?

జ: ప్రీమియం

✪ బీమా సంస్థలు, బీమా వ్యక్తులకు మధ్య ఒప్పందాన్ని తెలిపే పత్రం ఏది?

జ: పాలసీ

✪ బీమా పాలసీలో ఏ అంశాలు ఉంటాయి?

జ: 1) కాలపరిమితి

2) ఒకేసారి/ వాయిదాలుగా చెల్లించాల్సిన మొత్తం

3) బీమా కంపెనీకి చెల్లించాల్సిన మొత్తం

4) బీమా సంస్థ హామీ

✪ బీమా ఎన్ని రకాలుగా ఉంటుంది? అవి ఏమిటి?

జ: రెండు రకాలు. 1) జీవిత బీమా 2) సాధారణ బీమా

✪ జీవిత బీమా (Life Insurance) అంటే ఏమిటి?

జ: వ్యక్తి ప్రాణ నష్టానికి అతడి కుటుంబానికి నష్టపరిహారం అందించే విధానం

✪ సాధారణ బీమా (General Insurance) అంటే ఏమిటి?

జ: అగ్ని ప్రమాదాలు, వాహనాలు, పంటలు, జంతువులు మొదలైనవాటికి అందించే బీమా

✪ సాధారణ బీమాకు మరో పేరేంటి?

జ: జీవితేతర బీమా

✪ సాధారణ బీమాకు ఉదాహరణలు ఇవ్వండి.

జ: 1) అగ్ని ప్రమాద బీమా

2) వాహన బీమా

3) నౌకా బీమా

4) పంటల బీమా

✪ సాధారణ బీమా వ్యాపారం (జాతీయాకరణ) చట్టాన్ని ఏ సంవత్సరంలో ఆమోదించారు?

జ: 1972

✪ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను (GIC) ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ: 1973, జనవరి 1

✪ సాధారణ బీమా సంస్థలను ఏ సంవత్సరంలో జాతీయం చేశారు?

జ: 1973



R-11-11-17

✪ ఎన్ని సాధారణ బీమా సంస్థలను జాతీయం చేసి GIC ని ఏర్పాటు చేశారు?

జ: 107

✪ GIC తోపాటు ఎన్ని అనుబంధ సంస్థలను ప్రారంభించారు?

జ: 4

✪ GIC తోపాటు ఏర్పాటైన అనుబంధ సంస్థలు ఏవి?

జ: యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ

✪ న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీని ఎక్కడ ఏర్పాటు చేశారు?

జ: ముంబాయి

✪ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎక్కడ ఏర్పాటైంది?

జ: దిల్లీ

✪ నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎక్కడ ఉంది?

జ: కోల్‌కతా

✪ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఎక్కడ ఏర్పాటైంది?

జ: మద్రాసు

✪ GIC అనేది బీమా రంగంలో ఎలా పని చేస్తుంది?

జ: పునర్ బీమా సౌకర్యం కూడా అందిస్తుంది

✪ బీమా రంగంలో సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన కమిటీ?

జ: మల్హోత్రా కమిటీ

✪ మల్హోత్రా కమిటీని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 1993 – 94

✪ దేశంలో మొదటి బీమా సంస్థ ఏది?

జ: ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ (1818)

✪ ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీని ఎక్కడ స్థాపించారు?

జ: కోల్‌కతాలో ఇది యూరోపియన్లకు మాత్రమే బీమా సౌకర్యం కల్పిస్తుంది.

✪ భారత్‌లో మొదటి భారతీయ జీవిత బీమా సంస్థను ఎక్కడ, ఎప్పుడు స్థాపించారు?

జ: బొంబాయి, 1870

✪ భారతదేశంలో మొదటి భారతీయ జీవిత బీమా సంస్థ ఏది?

జ: బాంబే మ్యూచువల్ లైఫ్ ఇన్సూరెన్స్ సొసైటీ

✪ దేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

జ: 1912

✪ భారత్‌లో ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?

జ: 1912

✪ 1912 జీవిత బీమా చట్టం సవరణ ఏ సంవత్సరంలో చేశారు?

జ: 1938

✪ భారత్‌లో సమగ్ర జీవిత బీమా చట్టాన్ని ఎప్పుడు చేశారు?

జ: 1938

✪ IRDA కి పూర్వం బీమా నియంత్రణ చేసిన చట్టం ఏది?

జ: 1938 జీవిత బీమా చట్టం

✪ కేంద్రం జీవిత బీమా సంస్థలన్నింటిని ప్రభుత్వ యాజమాన్యం కింగకి తెస్తూ ఆర్డినెన్స్‌ను ఎప్పుడు జారీ చేసింది?

జ: 1956, జనవరి 19

✪ ఎల్ఐసీ ఇండియా చట్టాన్ని ఏ రోజున ఆమోదించారు?

జ: 1956, జూన్ 19

✪ ఎల్ఐసీని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1956, సెప్టెంబరు 1

✪ ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

జ: ముంబయి

✪ భారత్‌లో మొదటి సాధారణ బీమా సంస్థ ఏది?

జ: ట్రియెటన్ ఇన్సూరెన్స్ కంపెనీ

✪ ట్రియెటన్ ఇన్సూరెన్స్ కంపెనీని ఎప్పుడు, ఎక్కడ ప్రారంభించారు?

జ: కోల్‌కతా, 1850

✪ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (IRDA) ఏర్పాటును సిఫారసు చేసిన కమిటీ ఏది?

జ: మల్హోత్రా కమిటీ

✪ IRDA చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

జ: 1999

✪ IRDA సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: 2000, ఏప్రిల్ 19

✪ IRDA ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

జ: హైదరాబాద్

✪ IRDA ప్రధాన విధులు ఏవి?

జ: 1. బీమా పాలసీదారుల ప్రయోజనాల రక్షణ

2. బీమా రంగ అభివృద్ధి

3. బీమా రంగం క్రమబద్ధీకరణ

✪ పంటల బీమా పథకం అంటే ఏమిటి?

జ: ప్రకృతి వైపరీత్యాలు కలిగించే పంట నష్టం నుంచి రైతును రక్షించే బీమా పథకం

✪ మొదటి పంటల బీమా పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

జ: 1972 – 73 (గుజరాత్)

✪ గుజరాత్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టిన పంటల బీమా పథకం ఏ పంటకు వర్తించేది?

జ: పత్తి

✪ వర్ష బీమాను మొదటిగా ప్రతిపాదించింది ఎవరు?

జ: మైసూర్‌కు చెందిన చక్రవర్తి (1915)

✪ కేంద్రం పంటల బీమా పథకాన్ని 1965లో ప్రవేశపెట్టింది. దాన్ని పరిశీలించిన నిపుణుల కమిటీ అధ్యక్షుడు ఎవరు?

జ: దరం నారాయణ్

✪ GIC పైలట్ పంటల బీమా పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టింది?

జ: 1979

✪ GIC ప్రవేశపెట్టిన పైలట్ పంటల బీమా పథకాన్ని ఏ విధానం ఆధారంగా అమలు చేశారు?

జ: ఏరియా అప్రోచ్

✪ పంటల బీమా విధానంలో ఏరియా అప్రోచ్‌ను ప్రవేశపెట్టింది ఎవరు?

జ: వి.ఎం. దండేకర్

✪ భారతదేశంలో 'పంటల బీమా పితామహుడు' ఎవరు?

జ: వి.ఎం. దండేకర్

✪ సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1985, ఖరీఫ్

✪ సమగ్ర పంటల బీమా పథకాన్ని ఏ సంవత్సరంలో రద్దు చేశారు?

జ: 1997

✪ జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని (NAIS) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1999 – 2000

✪ ఏ పథకాన్ని 'రాష్ట్రీయ కృషి బీమా యోజన' అని పిలుస్తారు?

జ: జాతీయ వ్యవసాయ బీమా పథకం

✪ భారత వ్యవసాయ బీమా సంస్థ (AICI) ఎప్పుడు ఏర్పాటైంది?

జ: 2002 డిసెంబరు

✪ విత్తన పంటల బీమా పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

జ: 2000

✪ వ్యవసాయ ఆదాయ బీమా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2003

✪ వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

జ: 2007

✪ సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని (MNAIS) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2010

✪ ఏ పథకాల స్థానంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా (PMFBY) యోజనను ప్రవేశపెట్టారు?

జ: NAIS, MNAIS

✪ PMFBY ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2014, అక్టోబరు 11

✪ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను (PMSBY) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2015, మే 9

✪ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనను (PMJJBY) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2015, మే 9

✪ ఆరోగ్య బీమా ప్రమాణీకరణ కోసం IRDA ఎప్పుడు మార్గదర్శకాలను విడుదల చేసింది?

జ: 2013

✪ IRDA ఆరోగ్య బీమా మార్గదర్శకాల ప్రకారం ఆరోగ్య బీమాకి వ్యక్తి కనిష్ఠ వయసు ఎంతగా నిర్ణయించింది?

జ: 65 సంవత్సరాలు

✪ IRDA 2013 మార్చిలో ఎన్ని ఆరోగ్య రంగ బీమా కంపెనీలకు లైసెన్సులు మంజూరు చేసింది? అవి ఏవి?

జ: నాలుగు సంస్థలు.

1. స్టార్ హెల్త్ అండ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
2. అపోలో మ్యూనిచ్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
3. మాక్స్ బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
4. రెలిగేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

ఈ సంస్థలను స్టాండ్ ఎలోన్ ఆరోగ్య బీమా సంస్థలు అంటారు.

✪ బీమా రంగం అభివృద్ధి మదింపు సూచికలు ఏవి?

జ: 1. బీమా చొరబాటు (Insuranse Penetration)

2. బీమా సాంద్రత (Insuranse Density)

✪ బీమా చొరబాటు అంటే ఏమిటి?

జ: ఒక సంవత్సరం GDP కి, పూచీకత్తు ఇచ్చిన ప్రీమియాల మధ్య నిష్పత్తిని తెలిపేది.

✪ మొత్తం జనాభాకు ప్రీమియంతో ఉన్న నిష్పత్తిని తెలిపేది?

జ: బీమా సాంద్రత

✪ బీమా రంగంలోకి ప్రైవేట్, విదేశీ సంస్థలు ఏ సంవత్సరం నుంచి అనుమతి పొందాయి?

జ: 2000

**మల్హోత్రా కమిటీ సిఫారసులు**

✪ బీమా రంగంలో ప్రైవేట్ రంగానికి స్థానం కల్పించడం.

✪ GIC అనుబంధ కంపెనీలకు స్వతంత్రం కల్పించడం.

✪ బీమా రంగ అభివృద్ధి, క్రమబద్ధీకరణకు IRDA ఏర్పాటు.

✪ బీమా రంగంలో విదేశీ సంస్థలకు అనుమతి.

✪ 26% విదేశీ పెట్టుబడులకు అనుమతి.

**రచయిత: దాసరి రాజేందర్**